ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 25 మార్చి, 2024 | పేజీలు : 05

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి




**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆదివారం సిద్దిపేట ఏసిపి మధు అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్బంగా రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కర్యక్రమంలో ఎస్ఐ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా మట్టి అక్రమ వ్యాపారం



రెండు టిప్పర్లను పట్టుకున్న వంగర పోలీసులు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఏలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా తవ్వకాలు చేస్తూ అక్రమ మార్గంలో కొందరు మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో డబ్బు సంపాదనే లక్ష్యంగా మట్టి అక్రమ వ్యాపారాన్ని ఎంచుకుని రెచ్చిపోతున్నారు. ఆదివారం మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన గుండెల్లి మొగిలి పట్టా భూమి నుండి అతనికి తెలియకుండా మొరం తరలిస్తున్నారని వంగర పోలీసులకు పిర్యాదు చేయడంతో రెండు టిప్పర్లను పట్టుకున్నారు. హుజురాబాద్‌కు చెందిన సంపంగి సాంబయ్య, మాట్ల అభిషేక్, అజయ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా అదే రోజు అదే గ్రామచెరువు శిఖంలో జెసిబి యంత్రంతో మట్టి తవ్వకాలు కొనసాగాయి. అక్కడ నుండి ట్రాక్టర్ల ద్వారా విచ్చలవిడిగా మట్టి అక్రమ రవాణా సాగించారు. రెండు టిప్పర్లు మాత్రమే పట్టుబడగా జెసిబి, ట్రాక్టర్లు తప్పించుకున్నట్లు తెలుస్తుంది.




## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా ప్రజలు హోలీ పడుగను ప్రశాంతంగా ప్రశాతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోళీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.
ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన ంరగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వారిపై రంగులు చల్లవద్దని ఎస్పి కిరణ్ సూచించారు.

# మెదక్ లోకసభకు ఖరారు కాని కాంగ్రెస్ అభ్యర్థి




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా వెలుగు వెలిగిన మెదక్ లోకసభ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిథ్యం వహించిన మెదక్ నియోజక వర్గం కావటంతో పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమర్థుడైన అభ్యర్థి కోసం అన్వేషిస్తుంది. మెదక్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో సిద్దిపేట జిల్లాకు చెందిన గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాలు, మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి జిల్లాలో పటన్‌చెరువు, సంగారెడ్డి ఏడు నియోజక వర్గాల్లో విస్తరించి ఉంది. మెదక్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, మిగత ఆరు నియోజక వర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పటాన్‌చెరువు మండలం చిట్కుల్ సర్పంచ్ చిట్కుల్ మధు, పారిశ్రామిక వేత్త, నరేన్ ట్రస్టు ఆధినేత చాగండ్ల నరేంద్రనాథ్‌లు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. ముందుగా మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి హన్మంత్‌రావు, సంగారెడ్డి మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డిలు సైతం టికెట్ ఆశించి తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేశారు. కాని జగ్గారెడ్టి సతీమణి నిర్మల జగ్గారెడ్డికి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కార్పొరేషన్ పదవి దక్కటం పోటీ నుండి విరమించుకున్నట్లు సమాచారం. ముందుగా ఉత్సాహాం చూపిన మైనంపల్లి హన్మంత్‌రావు అర్థిక పరిస్థితుల దృష్ట్యా టికెట్ పోటీ నుండి తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే లోకసభ ఎన్నికలకు షెడ్యూల్ వెలువటంతో బిజెపి నుండి మాజీ ఎంఎల్ఏ రఘునందన్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంఎల్‌సి వెంకట్రామ్‌రెడ్డిని ప్రకటించారు. కాని కాంగ్రెస్ టికేట్ మాత్రం ఇంకా ఖరారు కాలేదు. కాంగ్రెస్ నుండి నీలం మధు దాదాపు ఖరారైందని.. పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్న వేళ అనూహ్యాంగా చాగండ్ల నరేంద్రనాధ్ తెరమీదకు వచ్చారు. ఢిల్లీలో మకాం వేసిన నరేంద్రనాథ్ కాంగ్రెస్ టకెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పటాన్‌చెరువు మండలం చిట్కుల్ సర్పంచ్ నీలం పటాన్‌చెరువు నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించి ప్రయత్నాలు చేయగా ముందుగా ఖరారు చేశారు. ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అలక వహించి రాజీనామకు సిద్ధ పడటంతో తిరిగి కాటం శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ కేటాయించారు. దీంతో నీలం మధు బిఎస్‌పి పార్టీ నుండి పోటీ చేసి 46వేలకు పైగా ఓట్లు సాధించాడు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి మెదక్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్టి, జిల్లాకు చెందిన మంత్రి దామోదర రాజనర్సింహ్మతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు లు తమ ప్రచారాన్ని ప్రారంభించారు. లోకసభ నియోజక వర్గం పరిధిలో వివిధ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తూ ప్రచారం చేస్తున్నారు. రెండుమూడు రోజుల్లో కాంగ్రెస్ టికెట్ ను ఖరారు చేసే అవకాశం ఉంది. పార్టీ అధిష్టానం నీలం మధు వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ టికెట్ ఎవరికి వరిస్తుందో తెలియాలంటే మరో రోజులు వేచి చూడాల్సిందే.!

# అద్దె ఇంట్లో శవానికి చోటు ఇవ్వని ఇంటి యజమాని



**ప్రజాపక్షం/కేసముద్రం:** విలేజ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాంగోజు ఉపేంద్ర అత్త అయిన 23032024 రోజు సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో రాంగోజు రుకమ్మ మరణించగా కేసముద్రం స్టేషన్ లో ఒక కిరాయి ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. కాగా రాంగోజు రుక్కమ్మ మరణించగా అద్దె ఇంటి యజమాని డెడ్ బాడీని ఇక్కడ వేయొద్దని అనడంతో దిక్కుతోచని స్థితిలో సొంత ఇల్లు లేక గత బజారు పాలయ్యారు. గతంలో ప్రభుత్వం 75 గజాల ఇంటి స్థలంమంజూరు చేసి ఇంటి స్థల నివాస పట్టాను పంపిణీ చేయడం జరిగింది. కీర్తిశేషులు రుక్కమ్మ కోడలు ఉపేంద్ర పేరుపై పట్టా కేటాయించారు కానీ ఇప్పటికీ ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం పర్మిషన్ కేసముద్రం ఎమ్మార్వో ఇవ్వకపోవడంతో ఇంటి నిర్మాణం చేయలేదు. దానితో డెడ్ బాడీని ఎక్కడ పెట్టాలో తెలవగా అయోమయ స్థితిలో కేసముద్రం విలేజ్ స్మశాన వాటికలో డెడ్ బాడీని ఉంచడం జరిగింది. ఇంతకుముందు కూడా ఉపేంద్ర భర్త చనిపోయినప్పుడు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోవడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిరుపేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం చేసేలా చూడవలసిందిగా వారు వాపోయారు.

**మానవత్వాన్ని చాటుకున్న అంతర్యామి సంస్థ**

మరణించినటువంటి రుక్కమ్మ కుటుంబానికి కేసముద్రం విలేజ్ లోని అంతర్యామి అనే సంస్థ ఇటీవలే ఏర్పడగా రుక్కమ్మ కుటుంబానికి 8000 రూపాయలు అందజేశారు. ఈ యొక్క సంస్థ ఆధ్వర్యంలో ఇదే మొదటగా జరిగినటువంటి సహాయంగా ఆ యొక్క సంస్థ వారు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్యామి సంస్థ వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మా యొక్క సంస్థ కేసముద్రం విలేజ్ గ్రామములో అండగా నిలుస్తుందని దిక్కుతోచని రుక్కమ్మకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారు వారు అంత్యక్రియలో పాల్గొన్నారు.



## మనోహరాబాద్‌లో కుంగ్ ఫు, కరాటే పోటీలు




**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు కుంగ్ ఫు మాస్టర్ సంజీవ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే మరియు కుంగ్ ఫు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్ లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోటీల్లో సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొనగా,గెలిచిన క్రీడాకారులకు గ్రేడింగ్ బిల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు,క్రీడాకారులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలని కోరారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణకై కరాటే, కుంగ్ ఫు వంటి విద్యలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు ప్రవీణ్, శ్రీకాంత్, ప్రభాకర్ యాదవ్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/నర్సంపేట:** గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా గత రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నమని లీడ్ ఫౌండేషన్ నిర్వహకులు కాసుల రవి కుమార్ తెలిపారు. లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మాడి వరంగల్ జిల్లా స్థాయి అబాకస్, చెస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి వనప్రేమి గోక రామస్వామి, విజ్‌డమ్ స్కూల్ డైరెక్టర్ జావేద్, డాక్టర్ విశ్వనాథ్ నాయక్‌లు ముఖ్యఅథిదులుగా పాల్గోన్నారు. ఈ సందర్బాంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు శారీరక శ్రమ, ఆటల పట్ల పిల్లల్లో ఉత్సహం సన్నగిల్లుతుందని, మొబైల్ ఫోన్‌లో ఆటలు ఆడడం తగ్గించి , పిల్లలో ఆటల పట్ల ఉత్సహాన్ని పెంపొందించాలన్నారు . తల్లిదండ్రుల పట్ల , పెద్దలపట్ల గౌరవాన్న పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. మూడు దశలలో నిర్వహించిన అబాకస్, రెండు దశల్లో చెస్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అర్బాజ్, తౌసిఫ్, ప్రణవ్య, అర్మాన్ షా తదితరులు పాల్గోన్నారు.

## బిజెపిలో అసమ్మతి పోరు... పట్టించుకోని అధిష్టానం




**ప్రజాపక్షం/జహీరాబాద్:** దేశంలో ముచ్చటగా మూడవసరి బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని, అన్ని సర్వేల్లో కోడైకూస్తున్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని, ఏ పార్టీలో లేని ఆశావహులు బీజేపీ పార్టీలో ఉండగా వేరే పార్టీలో ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే అభ్యర్థిత్వం కోసం పోటీపడగా బీజేపీ పార్టీ నుంచి సుమారు డజనుకుపైగా మంది అభ్యర్థులు అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అయిన బిబి పాటిల్ బీజేపీలో చేరడంతో ఆయన పార్టీలో చేరిన రెండు రోజుల్లో జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇంతవరకు బాగానే ఉన్నా ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ అనుచరుడు గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి మొన్ననే బిజెపి పార్టీలో చేరకుండా పార్టీ కార్యక్రమాలలో అన్నితనై వ్యవహరిస్తూ గత 20 సం రాలకు పైగా పార్టీలో పని చేస్తున్న నాయకులకు సైతం లెక్కచెయ్యకుండా అన్ని తానై వ్యవహరించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వార్డు మేంబర్ గా గెలవని వ్యక్తి పార్టీలో ఒంటెద్దు పోకడలు ప్రదర్శిస్తే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని, సీనియర్లు, జూనియర్లు, కొత్త, పాత నాయకులు కలిసి ముందుకు వెళ్తేనే పార్టీ విజయం ఖాయం అని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇలాంటి వారితో పార్టీకి పెద్దఎత్తున నష్టం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్, బీజేపీ జిల్లా అధిష్టానం స్పందించి పార్టీ నాయకులను కార్యక్రమల్లో సమన్వయం చేస్తుందా లేక ఇలాంటి వాటిని చూసి చూడనట్టు వ్యవహరిస్తుందా వేచిచూడాలి.

## మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ నియామకం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** వర్గల్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గౌరారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గౌరారంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు నర్సారెడ్డి నియామక పత్రాలు అందజేస్తూ వర్గల్ మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, కాంగ్రెస్ నాయకులు తాల్ల భాను గౌడ్, పూదరి కర్ణాకర్ గౌడ్, గుండు నర్సింలు గౌడ్, నరేందర్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, నందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సంగెం కాంగ్రెపస్ మండలాధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన మండల సీనియర్ నాయకుడు గుమ్మడి హరిబాబు, అచ్చ నాగరాజు, జున్న కొమురుమల్లు సమక్షంలో కుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్‌కు చెందిన ఎలుగోయ లింగయ్య, జున్న దేవేందర్, గోపతి, మల్లయ్య, పెంతల సంపత్, ఎరుకల కుమారస్వామి, ఎరుకల శంకర్‌లింగం, పెంతల మోహన్, కురుదురి కుమారస్వామి, గోనె కొమురయ్య వీరితో పాటు 50 మంది ఉన్నారు. వారికి ఎమ్మెల్యే రేవూరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుంటపల్లి గ్రామ నాయకులు జున్న యాకయ్య, ఉపాధ్యక్షుడు జున్న రమేశ్, జక్క శ్రీనివాస్, కావట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని విమర్శిస్తే ఊరుకోం




**ప్రజాపక్షం/గజ్వేల్ :** కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన నర్సారెడ్డిని భూ అవినీతిపరుడని బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ విమర్శించారు. ఆదివారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతాప్ రెడ్డి రాజీవ్ రహదారి పక్కనే ఉన్న శిఖం భూములు, ఆర్విఎం ఆసుపత్రి వద్ద ప్రభుత్వ భూములు కబ్జా చేసిన ఘనత దక్కించుకున్నట్లు చెప్పారు. ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన దళిత పేదల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది. నువ్వు కాదా? అని ఆయన నిలదీశారు. నిజాయితీగా ప్రజా సేవ చేస్తూ ఎమ్మెల్యేగా ఎదిగిన నర్సారెడ్డిని విమర్శించే స్థాయి ప్రతాపరెడ్డికి లేదని విమర్శించారు. ప్రజల ముందు మొసలి కన్నీరు కరుస్తున్న ప్రతాప్ రెడ్డి ఆస్తుల వివరాలు అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు డాక్టర్ వహీద్, గుండు లక్ష్మణ్, శ్రావణ్ కుమార్, శివులు , సురేష్, మల్లారెడ్డి, జాకీర్, కర్ణాకర్, అంజి యాదవ్, జంహగిర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈ రంగుల హోళి పండుగ వేళ ప్రతి ఒక్కరి జీవితాల్లో అనందపు రంగులు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా హోలీ పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. వసంత ఋతువును స్వాగతిస్తూ జరుపుకునే హోలీ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు హోళి పండుగ జరుపుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, రసాయనాలతో చేసిన రంగులు వాడడం వల్ల ఆరోగ్య సంబంధమైన సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని, అందువల్ల సహజ సిద్ధమైన రంగులను వాడాలని తెలిపారు. చిన్న పిల్లలు రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. (రంగోలి ఆడి) రంగులు చల్లుకున్న తదుపరి పిల్లలు, యువకులు చెరువులు బావులు, కాలువల్లో స్నానాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, సంతోషం మాటున ప్రమాదం పొంచి ఉందని, ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు, నియంత్రణ చేయాలన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నిరుద్యోగ యువతీ యువతులకు అపెక్స్ ఎస్డీజి, చౌక్ ప్లాట్ ఫాం, శ్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. కూచారం, పరిసర గ్రామాల నుండి సుమారు 100 మంది నిరుద్యోగులకు సంబంధించి ఉద్యోగ అవకాశాలకై అప్లికేషన్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజాన్ గౌడ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల కోసమే ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన యువతులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. తకు కంప్యూటర్ బేసిక్ నాలెజ్,స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లాంటివి తీసుకుంటే మరెన్నో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని సూచించారు. శిక్షణకు సంబంధించి పూర్తి వివరాలు యువతి,యువకులకు వివరించినట్లు నాయిని ఉదయ రంజన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌక్ ప్లాట్ ఫాం ఫౌండర్ అభిషేక్ గుప్తా, అపెక్స్ ఎస్డీజి ఫౌండర్ మెంబర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధీర్ కుమార్, నేచర్ ఐకాన్ యువత, ఎంఎల్ఆర్ఐటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కాకుండా ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని పీఆర్టీయు టిఎస్ మండలాధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్టంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్న ట్లు ప్రభుత్వం నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. టెట్ పరీక్ష ఉంటేనే వారికి పదోన్నతులు కల్పించానున్నరని రాష్ట్రములో చాలా మంది ఉపాధ్యాయులకు టెట్ సర్టిఫికెట్ లేదని దాంతో వారికీ పదోన్నతులు నిలిపి వేశారని పేర్కొన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టెట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత పొందిన ఉపాధ్యాయులకి పద్దోన్నత్తులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో యువకులంతా కలిసి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యువకులు గ్రామంలోని ప్రతి కిరాణా షాపులకు తిరుగుతూ ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగంతో జరిగే అనర్ధాలను వివరిస్తూ,ప్లాస్టిక్ కవర్లు వాడకుండా కాలుష్యాన్ని తగ్గించాలని సూచించారు. కిరాణా సామాగ్రి కొనేందుకు వెళ్లేటప్పుడు ఇంట్లో నుంచి చేయిసంచి తీసుకొని వెళ్లాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**ప్రజాపక్షం/మంగపేట:** మహబూబాబాద్ సబ్ రిజిస్టార్ తస్లిమా ఏసీబీ కేసును కొందరు రాజకీయ నాయకులు ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఆదివాసి బిడ్డ సీతక్క కి ఆపాదించటం హాస్యాస్పదమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సబ్ రిజిస్టార్ తస్లీమా అవినీతి కేసు విషయమై నిజానిజాలు త్వరలోనే తేట తెల్లమవుతాయని కానీ ఈ లోగా కావాలని కొన్ని రాజకీయ పార్టీలు కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలు వేదికగా అడవి బిడ్డ సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేయటాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చౌకబారు విమర్శలు సీతక్క స్థాయిని ఎంత మాత్రం తగ్గించవని సాంబశివ రెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించనుందని ఈ విషయాన్ని ముందే గ్రహించిన కొందరు కాంగ్రెస్ విజయాన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతున్న సీతక్కకి అండగా ఉండాల్సింది. పోయి చౌకబారు విమర్శలు చేయటం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

## జాతి భవిష్యత్తును కాపాడుతా



**ప్రజాపక్షం/కొత్తగూడ:** జాతి భవిష్యత్తును కాపాడే బాద్యత నాదని తుడుందెబ్బ రాష్ట్ర అద్యక్షుడు, మహబుబాబాద్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటే చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. మహబుబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆదివాసీ సామాజీక వర్గానికి సుమారుగా నాలుగు లక్షల ఓట్లు ఉన్న కానీ రాజకీయ పార్టీలు ఆదివాసీలకు ఎంపీ టిక్కెటు కేటాయించకపోడాన్ని గమనిస్తే ఆదివాసులపై రాజకీయ పార్టీ వైఖరి ఏ విధంగా ఉందో స్పష్టమవుతుందని అన్నారు. అక్రమంగా ఎస్టీ జాబితలో కలపబడిన లంబాడీలకు అన్ని రంగాల్లో అవకాశం ఇస్తున్నారని విమర్శించారు. లంబాడీల తోలగింపును మేనిపేస్టోలో పెట్టని రాజకీయ పార్టీలకు ఆదివాసీ సమాజం పార్టమెంట్ ఎన్నికల్లో బుద్ధి చేప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శి అగబోయిన రవి,ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు కుంజ నర్సింహరావు, లక్ష్మి నారయణ, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## స్వామి వారికి ఘనంగా చక్ర స్నానం



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం స్వామి వారికి చక్ర స్నానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం 9 గంటలకు, హోమం, బలిహారంణ, మహాపూర్ణాహుతి అనంతరం 10 గంటలకు చక్రస్నానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ పుష్పయాగం, తిరువీది సేవా, ఏకాంత సేవలు, ద్వాదశారాధన, ధ్వజఅవరోహణ, కంకనోద్వాసన, సప్త వర్ణాలు, మహదాశీర్వచనం, పండిత సన్మానం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ వో లక్ష్మి ప్రసన్న, ఉత్సవ కమిటీ ఛైర్మెన్ మామిడల యాదవరెడ్డి, డైరెక్టర్ గాజుల రజని, ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగచార్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు..



**ప్రజాపక్షం/శివ్వంపేట:** ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ భగలాముఖి ట్రస్ట్ సభ్యులు సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ అన్నారు ఆదివారం మండల కేందంలో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజిపేట కిషన్ వారి కుమార్తెకు కుట్టు మిషన్ అందజేశారు దివ్యాంగుడు బాసంపల్లి చిన్న స్వామిగౌడ్ కు కిరాణా షాప్ నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు అలాగే శివంపేట గ్రామానికి చెందిన మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాజుపేట కిషన్ కూతురు మంచిగా చదువుకొని ఉపాధి అవకాశాలు లేక ఇంటి వద్దనే ఉండటంచే కుట్టు పని (టైలరింగ్) పని రావడంతో వారికి కుట్టు మిషన్ అందించడం జరిగిందని అన్నారు ప్రసాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చాలామందికి ఉపాధి అవసరం కోసం చాలా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంగతి విధితమే అని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సూర్య కుమార్ గౌడ్ విశ్వశ్రీ లాచాంబర్ లిఖిత శ్రీనివాస్ న్యాయవాది వజ్జ హనుమంతు కొండల్ పోచగౌడ్ సత్యనారాయణ గౌడ్ చిన్న కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం బలోపేతానికి కమిటీలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** అంబేద్కర్ సంఘాల బలోపేతానికి జిల్లా, మండల, గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో మండల కన్వీనర్లు బొల్లంపెల్లి రాజు, ఎల్తూరీ ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెప్యాల ప్రకాష్, సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు చిట్టెంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి గడిపె పవన్, ఉపాధ్యక్షులు పార్నందుల కుమారస్వామి, కార్యదర్శి గడిపె రవీందర్, ప్రచార కార్యదర్శి చిట్టెంపెల్లి అనిల్, సహాయ కార్యదర్శి కడారి రాజేష్, కోశాధికారి పార్నందుల ఆనందం, కార్యవర్గ సభ్యులు గడిపె సంపత్, ఆడెపు ప్రశాంత్, చిట్టెంపెల్లి నరేష్ ఇల్లందుల అరుణ్, పార్నందుల ప్రభాకర్, విష్ణు, గడిపె బిక్షపతి, గౌరవ సలహాదారులు గడిపె ఆదాం, ఇల్లందుల మధుకర్, చిట్టెంపెల్లి చిరంజీవిలు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం నాయకులు తాళ్లపెల్లి అశోక్, కోకన్వీనర్ గడిపె అరుణ్ కుమార్, కొమ్ముల రవీందర్, జేరిపోతుల ఐలయ్య, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు పార్నందుల సురేష్ తదితరుల పాల్గొన్నారు.


## ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దిపేట ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యక్రమాలు జరపడంతోపాటు క్యాంపు కార్యాలయం ఫ్లెక్సీని తొలగించకపోవడం విడ్డూరంగా ఉందని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనపై ఎలక్షన్ కమీషన్‌కు పిర్యాదు చేస్తామని,అధికారులు స్పందించి వెంటనే ఫ్లెక్సీ తొలగించాలని అన్నారు. ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్,ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు బడేకోల్ రాకేష్ యాదవ్,నాయకుడు మొగిలి రాకేష్ తదితరులు పాల్గోన్నారు.



## ఘనంగా ముగిసిన దుర్గామాత ఉత్సవాలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని రామచంద్రగూడెంలో రెండు రోజల పాటు నిర్వహించిన దుర్గామాత ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శనివారం అర్ధరాత్రి దాటాక దుర్గామాతకు గ్రామస్థులంతా అత్యంత భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుళ్ళ, శివసత్తుల పూనకాల నడుమ దుర్గామాత ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. తెల్లవారే వరకు ఆలయం వద్ద భక్తులు డుబ్బులోళ్లు చెప్పిన కథలను విని తరించారు. ఆదివారం ఉదయాన్నే దుర్గామాత ఆలయ పూజారులు గావు పట్టడంతో గ్రామస్థులు కోళ్లు, యాటలు బలిచ్చారు.పాడి పంటలతో, పిల్లపాపలతో చల్లంగా చూడాలని దుర్గామాతను వేడుకున్నారు. జనం భారీగా రావడంతో ప్రధాన రహదారి జనంతో నిండిపోయిందిమాజీ సర్పంచ్ పయ్యావుల లావణ్య కుమార్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత చింతనతో భక్తి భావం కలిగి ఉండాలని వారన్నారు.



మానవత్వం మంట కలిసిన వేళ

## ముస్లిం సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కేసముద్రం :** మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ముస్లింలు ఈరోజు కేసముద్రం విలేజ్ మసీదు వద్ద జరిగిన ఈ సమావేశంలో ముస్లింలు ప్రధానంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది. అనంతరం గౌరవ సలహాదారులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ హాఫీజ్, పెనుగొండ గ్రామానికి చెందిన షేక్ జావిద్ పాషలను ఎన్నుకోవడం జరిగింది. గౌరవసలహాదారుల, గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేసముద్రం మండల ముస్లిం కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా షేక్ మైబు సుభాని (అమీనాపురం), సయ్యద్ ఖాదర్ (పెనుగొం), మహమ్మద్ యాకూబ్ పాషా (ఉప్పరపల్లి), షేక్ సర్వర్ (కేసముద్రం విలేజ్), ప్రధాన కార్యదర్శిగా కేసముదం స్టేషన్ కు చెందిన షేక్ నయీం, సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ అంకూస్ (రంగాపురం), మహమ్మద్ గఫార్ (కేసముద్రం స్టేషన్), షేక్ బాష్మియా (మహమూద్ పట్నం), మహ్మద్ యాకూబ్ పాషా (కల్వ), కోశాధికారిగా షేక్ అక్బర్ (కేసముద్రం విలేజ్), సభ్యులుగా సయ్యద్ యాకూబ్ పెనుగొండ, మహమ్మద్ జావిద్ కేసముద్రం విలేజ్, మహమ్మద్ రఫీ కేసముద్రం విలేజ్, మహమ్మద్ నబిసాబ్ అర్పనపల్లి, మహమ్మద్ ఖాజా రంగాపురం, మహమ్మద్ సైదులు కోరుకొండపల్లి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ ఇంటికన్నె, సలీంపాషా ఉప్పరపల్లి, మహమ్మద్ అమీర్ అర్పనపల్లి, షేక్ రఫీ అన్నారం, షేక్ చాంద్ పాషా అర్పనపల్లిఅర్పనపల్లి, షేక్ సలీం అమీనాపురం గార్ల ను ఎన్నుకోవడం జరిగింది.

## గ్రామాలలో హోళ్లీ సంబరాలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో ఆదివారం హోలీ పండుగ జరుపుకున్నారు. మరికొన్ని గ్రామాలలో సోమ వారం నాడు హోలీ పండుగ జరుపుకొనున్నారు. కోడుపాక, కొత్త పల్లి, ఆరేపల్లి, యూసుపేట తోపాటు మరికొన్ని గ్రామాలలో ఉదయం నుండే చిన్న పెద్ద, తారతమ్యం లేకుండా ఒకరినొకరు ఆప్యాయతో హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంగులు చల్లుకున్నారు. నాయకులు యువకులు, మహిళలు రంగులు చల్లు కుంటూ పండగ ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రాజశేఖర్, నాగేశ్వర్ రావు, కొమురయ్య, శంకర్, మారుతి, శివాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవో పేతంగా ఏడుపాయల దుర్గమ్మ పల్లకి సేవ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని క్షేత్రంలో పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారి పల్లకి సేవ వైభవో పేతంగా జరిగింది. అదివారం సాయంత్రం అమ్మవారి క్షేత్రంలో మొదటగా ఆలయ గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం నుండి పల్లెకి సేవ ప్రారం భించగా భక్తులు పోటీపడుతూ పల్లెకి సేవలో పాల్గొన్నారు. ఆలయం నుండి రాజగోపురం మీదుగా శివాల ఆలయం నుండి అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్ర మంలో పూజారులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీ శర్మ, రాజ శేఖర్ శర్మ, పవన్ శర్మ, ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, శ్రీని వాస్, యాదగిరి, బ్రహ్మం రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతర బండ్ల ఊరేగింపు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని యూసుఫ్‌పేటలో ఘనంగా జాతర బండ్ల ఊరేగింపు కనుల పండుగగా జరిగింది. ఆదివారం హోళీ పండుగ పురస్కరించుకుని గ్రామ బస్టాండ్ సమీ పంలో పురాతనమైన రావి చెట్టు కింద ఉన్న అనంతపద్మనాభ స్వామికి గ్రామస్తులు జాతర బండ్లు ఊరేగింపు చేపట్టారు. ఈ బండ్ల ఊరేగింపులో మొదటి బండి పట్లోళ్ల వారిది కాగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి టెంకాయ కొట్టి బండ్ల ఊరే గింపు ప్రారంభించారు. పట్లోళ్ల (మాలిస్ పటెలు వారి) బండి అనంతరం పోలీస్ పటేల్, కరణం, రెడ్డిగారిలు, ఆరేపల్లి బండి, దాయర వారి, బొల రోడ్డ, బండ్లను అనుసరిస్తూ వివిధ కులస్తులు, 18 పని బాటల వారి బండ్లు ఊరేగింపులు పాల్గొన్నాయి. అనం తరం బండ్ల ఊరేగింపును తిలకించారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా స్థానిక నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## దోమల నివారణకు స్ప్రే పిచికారీ చేయించిన పంచాయతీ సిబ్బంది



**ప్రజాపక్షం/జహీరాబాద్:** సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి కోహీర్ మండల కేంద్రంలోని మండల పరి షద్ ప్రాదేశిక గ్రామం.1 ఎంపిటిసి ప్రతినిది సవుద్ షాహిద్ తన ప్రతినిధ్య ప్రదేశంలో దోమల బెడద అధికం అయినందున దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి 1 ప్రతినిధి సవుద్ షాహిద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ చారికి విజ్ఞప్తి చేయగా స్పందించిన కార్యదర్శి లక్ష్మణ్ చారి తన సిబ్బంది ద్వారా దోమల నివారణకు గల్లీల్లో తిరిగి స్ప్రే చేయించారు. కోహీర్ గ్రామ ఎంపిటిసి.1 పరిధిలో దోమలు, ఈగల బెడద అధికం అయినం దున నివారణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేసి బస్తీలో స్ప్రే చేయించడం జరిగిందని, తమ పరిధిలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ బ్లీచింగ్ పౌడర్ వెయ్యడం జరుగుతుందని అన్నారు.

# విద్య, ఉద్యోగం సాధికారత లక్ష్యంగా...

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** విద్య, ఉద్యోగం సాధికారత లక్ష్యంగా తమ యూని యన్ పనిచేస్తుంది. మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన కటికర్ల జంపయ్య ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించగా ఈ సందర్భంగా ఆదివారం మెపా తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగుల మొగిలి ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పుట్ట తిరు పతి ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మేము ఉన్నామని మనోధైర్యం చెప్పిన మెపా నాయకులు రూ.40,000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగం సాధికారత లక్ష్యంగా తమ యూనియన్ ముందుకెళ్తుందని అన్నారు. ముదిరాజ్ బంధువులు ఎవరికి ఆపద వచ్చిన మెపా తెలం గాణ రాష్ట్ర కమిటీ పక్షాన ఏదో ఒక రూపంలో సహాయం అందించడా నికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రేగుల మొగిలి ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజుల అంద రిని ఆర్థికంగా బలోపేతం చేయడా నికి అందరం కలిసికట్టుగా ఒకరికొ కరు సహాయంగా ఉండాలని కోరారు. మెపా జిల్లా అధ్యక్షుడు పుట్ట తిరుపతి ముది రాజ్ మాట్లాడుతూ..



ముదిరాజ్ కుటుంబానికి ఆపద వచ్చిందని చెప్పగానే ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోమెపా జిల్లా ఉపాధ్యక్షులు చెక్క బాబురావు, సోషల్ మీడియా ఇంచార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్,పెంద్యాలవెంకటేష్ ముదిరాజ్, డాక్టర్ ఆర్ ఎంపి చెక్క బిక్షపతి, తాళ్ల రవి పంబపూర్ విలేజ్ అధ్య క్షుడు చింతకాయల కిరణ్, ప్రధాన కార్యదర్శి చాగంటి సారయ్య, ఉపాధ్యక్షులు అప్పల వెంకన్న, పంబ పూర్ గ్రామ సర్పంచి బంటు రమేష్, ఎన్.కుమార్, చింతకాయల శ్రీను, పోల్ దాస్ సారయ్య, అప్పల వీరన్న, చైతన్ యాకయ్య, అరిగే వీర చంద్రం, కుల పెద్ద మనుషులు కటికర్ల వీర స్వాములు, బోయిని వెంకన్నపాల్గొన్నారు.

# అందరికీ ఆధారం ఆధార్ పార్టీ


**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్:** బడుగు బలహీన వర్గాలఅందరికీ ఆధారం ఆధార్ పార్టీ అని ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఈడ శేషగిరిరావు గౌడ్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లో గల సింధూరి హోటల్ లో ఆధార్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆధార్ పార్టీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు తాళ్ల పెళ్లి మధుసూదన్ గౌడ్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈడ శేష గిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీని స్థాపించి ఆరు నెలలు గడిచిన ఎన్నికల్లో ఆధార్ పార్టీకి ప్రజలు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామ కాలు వంటి నినాదాలతో రాష్ట్రం ఏర్పడి అత్యధిక శాతం బీసీ వర్గం ప్రజలు ఉన్న వారి ఆర్థిక అభివృద్ధికి ఏ ఇతర పార్టీలు రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. అందుకోసం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ వర్గం ప్రజల అభివృద్ధి కోసం ఆధార్ పార్టీ స్థాపించడం జరిగింద న్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆధార్ పార్టీ పోటీ చేస్తుందని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల పేద ప్రజల సమస్యలపై పోరాడతామనితెలిపారు. అనం తరం తాళ్లపల్లి రమేష్ గౌడ్ దంపతులను సన్మానిం చారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు




పొన్నం బిక్షపతి, మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర కుమార్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్య క్షులు బండి భద్రయ్య, జిల్లా నాయకులు తీన్మార్ రవి పటేల్, పరకాల సమ్మయ్య గౌడ్, తడుక సుధాకర్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంత పద్మనాభ స్వామి జాతర

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కొత్తప ల్లిలో ఘనంగా అనంత పద్మనాభ స్వామి జాతర ను గ్రామస్తులు కనుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఆది వారం హోలీ పండుగ పురస్కరించుకొని సాయంత్రం వేళలో అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ జాతర బండ్ల ఊరేగింపు చేపట్టారు. ఈ జాతర బండ్లను గ్రామం నుండి అనంతపద్మనాభ స్వామి గుట్ట వరకు ఊరేగింపు సమయంలో డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలు మధ్య బండ్ల ఊరేగింపు జరిగింది. జాతర సంద ర్భంగా పద్మనాభ స్వామి గుట్టకు పూర్తిగా రంగురం గుల లైజర్ లైట్లు స్వాగత తోరణాలను అమర్చారు. దీనితో పూర్తిగా అనంతపద్మనాభ స్వామి గుట్ట రంగుల మాయంగా మారింది. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి మల్లప్ప, నాయకులు బైండ్ల సత్యనా రాయణ, సంగమేశ్వర్, సంతోష్ కుమార్ గౌడ్, సంతోష్ చారి, గ్రామ స్తులు కరణం వసంతరావు, అనంత రావు, కుమార్ తో పాటు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొ



న్నారు.కళ్యాణోత్సవానికి హాజరుకానున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,కొత్తపల్లి అనంత పద్మనాభ స్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన శ్రీవారి కల్యాణోత్సవానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కరణం ఉమాదేవి, హాజ రవుతున్నట్లు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలి పారు. సోమవారం భూదేవి అనంత పద్మనాభ స్వామి కళ్యాణ ఉత్సవానికి భారీ ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఉంటుందని వారు తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కిక్కిరిసిన ఏడుపాయల దుర్గమ్మ క్షేత్రం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడు పాయల వనదుర్గామాత సన్నిధి భక్తులతో నిండిపో యింది. ఆదివారం సెలవు దినం కావడంతో జిల్లా లోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వనదుర్గమ్మ దర్శనా నికి తరలిరావడంతో ఆలయ పరిసరాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సత్రాలన్నీ భక్తులతో నిండిపో యాయి. భక్తులు ముందుగా చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి, వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్లు, మేళ తాళాలతో బోనాలు, ఒడిబియ్యం సమ ర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమ ర్పించి మొక్కలు చెల్లించుకు న్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరె త్తింది. మమ్మేలు మాయమ్మ, ఏడుపాయల వనదుర్గమ్మ తల్లీ.. అంటూ భక్తులు వేడుకు న్నారు. ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీ శర్మ, పార్థివ శర్మలు



పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ పాలకమండలి ఛైర్మన్ బాల గౌడ్, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరా ల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజ నాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమ య్యారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై నరేష్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలి



**ప్రజాపక్షం/టేక్మాల్:** పండుగలను శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై మురళి సూచించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టేరకు పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల పరిధిలోని గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పండుగలను అన్ని వర్గాల వారు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మత పెద్దలు యువకులు హాజరయ్యారు.

## ఆరే క్షత్రియ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ గ్రామం ఆరే క్షత్రియ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీటీసీ గురజాడ బాలాజీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా కందుగుల కరుణాకర్ ఉపాధ్యక్షులుగా బూర్గుల రాజేష్ బూరుగుల రాజు ప్రధాన కార్యదర్శిగా కుసుంబ హరికిషన్, సహాయ కార్యదర్శిగా కుసుంబ సతీష్ కోశాధికారిగా బూర్గుల కనకారావు కార్యవర్గ సభ్యులు కందుల రాజేశ్వర రావు, బూరుగుల బాలయ్య, వెంకటరమణ, కాంతారావు, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎలక్షన్ అబ్జర్వర్‌గా గురజాడ బాలాజీ వ్యవహరించి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలపడం జరిగింది.

## నర్సారెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్



**ప్రజాపక్షం/కొండపాక:** పూటకో పార్టీ మారే వంటేరు ప్రతాప్ రెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదని కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగరావు మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కనీసం గ్రామ వార్డ్ మెంబర్‌గా గెలువని ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజల ఆదరణ పొందిన నర్సారెడ్డిని విమర్శించే స్థాయి మాట్లాడే అర్హత తనకు లేదన్నారు.నర్సారెడ్డి గ్రామ స్థాయి నుండి సర్పంచ్, ఎంపీపీ, డిసిసిబి చైర్మన్, ఎమ్మెల్యే స్థాయికి చేరిన మాజీ ఎమ్మెల్యే అని తనని విమర్శిస్తే ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలలో తిరగకుండా తరిమికొడతారని హెచ్చరించారు.అధిష్టానం మెదక్ ఎంపీ సీటు ఎవరికిచ్చిన వారి గెలుపు కోసం కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని గెలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కొయ్యడం వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్ట పరశురాములు, పంజా అఖిల్, మధు, చిరంజీవి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సత్యం దంపతులకు సన్మానం

**ప్రజాపక్షం/గజ్వేల్:**ఆర్యవైశ్య నేత, శ్రీ కొండ పోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ అయిత సత్యం, పుష్పలత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త మాట్లాడుతూ సమాజ సేవలో ముందు వరుసలో ఉన్న అయిత సత్యం కరోనా క్లిష్ట సమయంలో కూడా అన్నదాన కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించి నట్లు తెలిపారు. అలాగే అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తూ అన్నదాన కార్యక్రమాలలో ముందు వరుసలో నిలిచిన అయిత సత్యంకు అన్నదాన ప్రభువుగా బిరుదు ఇవ్వడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు సిద్ది నవీన్, కైలాస ప్రశాంత్, అత్తెల్లి నవీన్, గందే రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**ప్రజపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాది మంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో మోహన్ రెడ్డి, చైర్మన్ గోపాల్ రెడ్డి, ఏర్పాట్లు చేయించారు. అలాగే ముదిరాజ్ రాష్ట్ర నాయకులు నీలం మధు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, నాయకులు కొండలరెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, మాణిక్య రెడ్డి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, అమ్మవారికి దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.



## ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు...



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ భగలాముఖి ట్రస్ట్ సభ్యులు సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజిపేట కిషన్ వారి కుమార్తెకు కుట్టు మిషన్ అందజేశారు దివ్యాంగుడు బాసంపల్లి చిన్న స్వామిగౌడ్ కు కిరాణా షాప్ నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు అలాగే శివంపేట గ్రామానికి చెందిన మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాజుపేట కిషన్ కూతురు మంచిగా చదువుకొని ఉపాధి అవకాశాలు లేక ఇంటి వద్దనే ఉండటంచే కుట్టు పని (టైలరింగ్) పని రావడంతో వారికి కుట్టు మిషన్ అందించడం జరిగిందని అన్నారు ప్రసాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చాలామందికి ఉపాధి అవసరం కోసం చాలా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంగతి విధితమే అని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సూర్య కుమార్ గౌడ్ విశ్వశ్రీ లాచాంబర్ లిఖిత శ్రీనివాస్ న్యాయవాది వజ్జ హనుమంతు కొండల్ పోచగౌడ్ సత్యనారాయణ గౌడ్ చిన్న కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గత వారం రోజుల క్రితం కురిసిన గాలివాన కు మామిడి తోటల ముడి కాయలు నెలరాలడంతో రైతులు బోరున విలపించారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గత వారం రోజుల క్రితం కురిసిన గాలివానకు మామిడి రైతులు మామిడి కాయలు నేలరాలి అపార నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల నష్టం పై ప్రత్యేక బృందాలు గ్రామాలను సందర్శించడంతో సంబంధిత అధికారులకు వీరి గోడును వినిపించారు. ఆరుగాలని కాపాడి మామిడికాయ చేతికి వచ్చే సమయానికి అకాల గాలివానకు చెట్ల కాయల నేలరాలాయని ఎండకాలంలో చుక్క చుక్క నీరు పెట్టి మామిడికాయలను కాపాడుకున్నామని అవి నెల రాలడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో దిగులు చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఆదుకొని రైతులకు మనోధైర్యాన్ని కల్పించాలని తెలిపారు. గ్రామంలోని దేశెట్టి రాజు బోర్ర బుదయ్య దుబాసి వాణి బక్కన్న గారి వెంకట స్వామి గౌడ్, వీరి మామిడి తోటలను అధికారులు సందర్శించడం జరిగిందన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి నారాయణ, సంజీవ్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, పంగ రాజు, తదితర రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ గ్రామ అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగింది.సంఘం అధ్యక్షులుగా బాకి రాజు, ప్రధాన కార్యదర్శిగా రోశిలి కిషన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తామని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు.పాలకవర్గ సభ్యులుగా కోశాధికారిగా కౌడాయపల్లి ఎల్లం, ఉపాధ్యక్షులుగా చినిగారి రామకృష్ణ, కొమ్ము నర్సింలు, సహాయ కార్యదర్శిలుగా రోసిలి నాగరాజు, పల్లె అరుణ్, క్రీడల కార్యదర్శిగా సంపత్, ప్రచార కార్యదర్శిగా బాకి రాజశేఖర్, రోశిలి కరుణాకర్, సాంస్కృతిక కార్యదర్శిగా పల్లె బాబు, కార్యనిర్వహణ అధికారిగా పిల్లి శివరాజ్‌లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్య సలహాదారులు బిక్షపతి, ప్రభాకర్, యాదయ్య, మల్లికార్జున్, యాదగిరి, స్వామి, రవి, అశ్వద్ధామ, లక్ష్మ ణ్, రాజు, నరసింహులు, నరేష్, భూపతి రాజు, రాజశేఖర్, మహేష్, కరుణాకర్, రవి, సంపత్, బాలకిషన్, రాజు, కరుణాకర్‌పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాలు దీక్ష అద్భుతం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మార్కెండేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామ భక్త కోటిభక్త సమాజం సంస్థ నిర్వహించిన కోటి తలంబ్రాలు కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎతుత్న పాల్గొన్నారు. రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి తమ భక్తిని చాటుకున్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు, గోటితలంబ్రాలు తీసుకొచ్చి మమ్ముల్ని సైతం శ్రీరాముని కల్యాణ తలంబ్రాల్లో పాలుపంచుకునే మహా భాగ్యాన్ని కల్గించినందుకు ఆనందం వక్తం చేసినట్లు పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశం తెలిపారు. అనంతరం రామకోటి రామరాజును ఘనగా సన్మానించారు. ఈకార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా బాధ్యులు బైరి నరేష్, అయిత శ్రీకాంత్, సురేష్, దేవేందర్, మహేశ్, లక్ష్మ ణ్, నగేశ్. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో ఆక్రమాలు, భూకబ్జాలకు పాల్పడిన బిఆర్ఎస్ నేతలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సిద్దిపేట నియోజక వర్గంలో బిఆర్ఎస్ నాయకులు తమ ఇష్టాను రీతిలో ఎకరాలకు.ఎకరాలకు భూ కబ్జాలకు పాల్పడినట్లు సిద్దిపేట నియోజక వర్గం కాంగ్రెస్ఇంచార్జి పూజల హరి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆరోపించారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిద్దిపేట ప్రశాంత్‌నగరకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు సర్వే నెంబర్ 2000లో తమ భూమిని కబ్జా చేశారని బాధితులు కాంగ్రెస్ నాయకులకు వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఒక రెవెన్యూ అధికారి అండదండలు ఉండటంతో రెవెన్యూ విభాగంలో ఆ ల్యాండ్‌ను తప్పుదోవ పట్టించేలా తారుమారు చేసి బిఆఱ్ఎస్ నాయకుని పేరిట రికార్డులను ఎక్కించుకన్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ మను చౌదరి దృష్టికి తీసుకెళ్లి సదరు అధికారిని సస్పెనన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు పైస, పైస కూడబెట్టి ప్లాట్‌లు కొనుగోలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు గద్దలా వచ్చి తన్నుకపోతున్నారనన్నారు. అధికారుల అండదండలతో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సిద్దిపేటలో ఎక్కడ చూసిని బిఆర్ఎస్ నేతల అక్రమాలు, భూకబ్జాలు కనిపిస్తున్నా యన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.